సూర్య
18వ వసంతంలోకి..
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 1 మార్చి 2025
పేజీలు 8

# ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

### వైసీపీ చేసిన విధ్వంసాన్ని సరిచేసేలా ఉన్న కూటమి ప్రభుత్వ బడ్జెట్ : ఎమ్మెల్యే గద్దె రామమోహన్



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధికి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూనే కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు సమ ప్రాధాన్యతనిచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసే విధంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం అమరావతిలోని అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన 2025-26 రాష్ట్ర బడ్జెట్ గత ఐదు సంవత్సరాలు పాటు రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ చేసిన విధ్వంసాన్ని సరిచేసే విధంగా ఉందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా, మిగతా 2లో

# జిల్లాలో పెన్షన్లకు రూ.98.20కోట్లు

### పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా సమన్వయంతో పనిచేయండి

### క్షేత్రస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** జిల్లాలో మార్చి 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,29,913 పెన్షన్లకు రూ. 98.20 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేలా దిశానిర్దేశం చేశారు. శనివారం ఉదయం 7 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించి, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. రెండో తేదీ ఆదివారం కావున పెన్షన్ల పంపిణీ ప్రక్రియను మూడో తేదీ నాటికి 100 శాతం పూర్తిచేయాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్ద నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పెన్షన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కారణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని.. ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, పాఠశాల లేదా కళాశాలలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు, సిగ్నల్ సమస్య, నరేగా పనిప్రాంతం.. తదితర మిగతా 2లో...

# అంగరంగ వైభవంగా తిరునాళ్ల

- సంగమేశ్వర స్వామి తిరునాళ్లలో పాల్గొన్న ఎంపీ కేశినేని చిన్ని
- ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు
- అలరించిన ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఎడ్ల పోటీలు
- భారీ స్వాగతం పలికిన కూటమి శ్రేణులు



**నందిగామ ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** మండలంలోని దాములూరు (కూడలి) గ్రామంలోని సంగమేశ్వర స్వామి తిరునాళ్ల మహోత్సవంలో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. శ్రీ కూడలి సంగమేశ్వర స్వామి వారి దేవాలయంలో సంగమేశ్వర స్వామిని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ కూడలి సంగమేశ్వర స్వామి వారి దేవాలయం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఎడ్ల పూటీ లాగుడు పోటీలు ఏర్పాటు చేశారు. ఎడ్ల పూటీ లాగుడు పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. కొబ్బరికాయలు కొట్టి ఎడ్ల పూటీ లాగుడు పోటీలను ప్రారంభించిన ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ), ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య ), ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ పాల్గొన్నారుఎడ్ల పూటీ లాగుడు పోటీలను ఆసక్తిగా ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు తిలకించారు.ప్రాచీన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాలన్న ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని ) కాపాడాలి అన్నారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ డైరెక్టర్ మన్నే కళావతి, 2





# రోడ్లు వేశారు.. కల్వర్టులు మరిచారు

2లో

(మొదటిపేజీ తరువాయి)

## ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ఉందని ఆయన అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, రైతులు, మహిళల కొనుగోలు శక్తిని పెంచేలా, ప్రాంతీయ అసమానతలు అధిగమించేలా అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా చాలా చక్కగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందని అన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విధించిన పన్నులను తొలగిస్తూ ప్రజలపై ఎటువంటి కొత్త పన్నుల భారం మోపకుండా రాష్ట్రానికి రెవెన్యూ సమకూరేలా మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్‌ను తయారు చేశారని వివరించారు. మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని పాటించి బడ్జెట్‌లో మూలధన వ్యయానికి అధిక నిధులు కేటాయించారని తెలియజేశారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేసిందని, 2019-24 సంవత్సరాల మధ్య వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు బడ్జెట్‌లో తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్లు రూ. 4 వేలకు పెంపు, దివ్యాంగులకు రూ.15 వేలకు పెంపు, 204 అన్న క్యాంటీన్ల ఏర్పాటు, అర్చకులు, ఇమామ్, మైజాన్‌లకు గౌరవ వేతనం పెంపు, 16,437 పోస్టులతో డీఎస్సీ ప్రకటన వంటి ఎన్నో కార్యక్రమాలను కూటమి ప్రభుతవ్ చేపట్టిందని వివరించారు. రైతులకు పెట్టుబడి సాయానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ "అన్నదాత సుఖీభవ" పథకానికి బడ్జెట్‌లో రూ.6,300 కోట్లను కేటాయించడం ద్వారా రైతులకు వెన్నుదన్నుగా నిలబడినట్లు అయ్యిందని చెప్పారు. బడ్జెట్‌లో 10.8 శాతం నిధులను విద్యా రంగానికి కేటాయించడం జరిగిందని, గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రూ.2.43 లక్షల మంది విద్యకు దూరం అయ్యారని, పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లను కేటాయించి విద్యా రంగాన్ని బలోపేతం చేసిందన్నారు. 2025- 26 విద్యా సంవ త్సరం నుంచి విద్యార్థుల తల్లికి వందనం కింద రూ.15 వేలు విద్యార్థుల తల్లులకు అందచేస్తోందన్నారు. బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఎస్సీల సంక్షేమానికి రూ.20,281కోట్లు, ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు, మైనార్టీల సంక్షేమానికి రూ.5,434 కోట్లు, ఇ.డబ్ల్యు.ఎస్. సంక్షేమా నికి రూ.10,619 కోట్లు కేటాయించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేసిందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు.

### అంగరంగ వైభవంగా తిరునాళ్ల

మండల అధ్యక్షులు వీరంకి వీర స్వామి, మండల ప్రధాన కార్యదర్శి తోట నాగమల్లేశ్వరరావు, దేవస్థాన కమిటీ సభ్యులు గింజుపల్లి శ్రీను పాల్గొన్నారు.

### జిల్లాలో పెన్షన్లకు రూ.98.20కోట్లు

కారణాలను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా యాప్‌లో చేసిన ఏర్పాట్లపై సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సమావేశం ఏర్పాటు చేసి పెన్షన్ల పంపిణీకి సంబంధించిన వివరాలను తెలియజేయాలని, అదేవిధంగా పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. టెలీకాన్ఫరెన్స్‌లో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

### బలుసుపాడు లో పొలంబడి కార్యక్రమం



**జగ్గయ్యపేట: ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** మండలంలోని బలుసుపాడు గ్రామంలో రైతులకు రబి వరి పంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పై( జి ఏ పి) పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం వరి పంటలో వచ్చే కాండం తులుచు పురుగు, ఆకు చుట్టు పురుగు, అగ్గి తెగులు నివారణ చర్యలు గురించి వివరించటం జరిగింది. కాండం తొలుచు పురుగు, ఆకు చుట్టు పురుగు నివారణ కొరకు వేప నూనె, క్లోరి పైరి ఫాస్2.5 మిల్లీమీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. అగ్గి తెగులు నివారణకు సుడోమినాస్ ద్రావణాన్న10 మిల్లీమీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. జగ్గయ్యపేట ఏ డి ఏ భవాని మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం వరి పంటలో ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. పైరు పొట్ట దశలో 24 కేజీల నత్రజని, 18 కేజీల ఫాటాస్ ఎరువును కలిపి వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఎస్ గరికపాడు శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణంరాజు, ఏ డి ఏ భవాని, ఏవో వరలక్ష్మి, ఆర్ఎస్ కె సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# రోడ్లు వేశారు.. కల్వర్టులు మరిచారు



**కంచికచర్ల, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** స్థానిక డివిఆర్ మోడల్ కాలనీలో సిసి రోడ్లను వేశారు కానీ కల్వట్లు మరిచారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మోడల్ కాలనీ ప్రధాన రోడ్డు పక్కన గల అంతర్గత రోడ్లకు అనుసంధానంగా ఉన్న కాలువలపై కల్వర్టుల నిర్మాణాల్ని మరిచారు. కల్వర్టుల నిర్మాణానికి తీసిన గోతులు నెలలు కావస్తున్న పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లకు తీరిక దొరకడం లేదా అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రజలు కల్వర్టుల నిర్మాణ ప్రాంతంలో నడవడానికి వీలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా తీసిన గుంతలలో మురుగు నీరు చేరి తీవ్ర దుర్వాసన వెదజల్లుతుంది.దోమల బెడద ఎక్కువై ప్రజలు అల్లాడుతున్నారు. కాలువల నిర్మాణానికి రెండు పక్కల గోడలైతే నిర్మించారు కానీ దాన్ని పూర్తి చేయడానికి నెలలు గడుస్తున్నప్పటికీ అధికారులు కూడా శ్రద్ధ చూపడం లేదని కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది కానీ వాటి నిర్మాణానికి సరైన పర్యవేక్షణ లేక పనులు అసంపూర్తిగా మిగిలిపోతున్నాయి. ఇలాంటి జాప్యం వలన ప్రజలకు ప్రభుత్వంపై అసంతృప్తి ఏర్పడుతుంది. దీంతో సొమ్ము పోయి శని పట్టిన చందంగా మారింది. అధికారులకు కాంట్రాక్టర్లకు మధ్య ఏమి లాలూచీ జరిగిందో కానీ ఎక్కడ పనులు అక్కడే ఆగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకునే నాధుడే లేడు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల అవసరాలను గుర్తించి వాటి నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేయాలని పలువురు కాలనీవాసులు కోరుతున్నారు.

## దర్జీలు రూపొందించిన దుస్తులే మనిషికి అందం



**గుడివాడ, మేజర్ న్యూస్:** దర్జీల నేర్పరితనంతో రూపొందించిన వస్త్రాలతోనే వ్యక్తి యొక్క అందచందాలు బయటపడతాయని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం టైలర్స్ డే వేడుకలను టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక టైలరింగ్ స్ట్రీట్లో ఘనంగా నిర్వహించారు. ట్రైలర్స్ జెండాను జనసేన నాయకుడు బూరగడ్డ శ్రీకాంత్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావులతో కలసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి ఆవిష్కరించారు. తొలుత మిషన్ను కనిపెట్టిన విలియమ్స్ హెరీవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చలనచిత్రరంగంలో మహానటులు రామారావు, అక్కినేని అత్యుత్తమ స్థాయికి ఎదిగారంటే అందుకు కారణం దర్జీలు రూపొందించిన వస్త్రాలేనన్నారు. ఎన్.టి.ఆర్. వస్త్రాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవారన్నారు. దర్జీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గతంలోనే వృత్తిదారులకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు లంకపల్లి లాజర్, కార్యదర్శి అన్ను శ్రీనివాసరావు, ట్రజర్ ఎం. మంగరాజు, నాయకులు రసూల్ బేగ్, ఖాధీ స్టోర్స్ అధినేత షయ్యద్ గఫర్, ఎ.సాంబశివరావు, సిహెచ్, జోషి, రిజ్వాన్, ఎం. వెంకటేశ్వరరావు, సిహెచ్ సత్యనారయణ, వి.నరసింహారావు, ఉమారాణి, ముంజుల, పద్మావతి, కవిత, అన్నపూర్ణ, టిడిపి నాయకులు జగన్ మోహనరావు, ముళ్ళపూడి రమేష్, గోవాడ శివ, సయ్యద్ జబీన్, సిపియం నాయకులు ఆర్సిపి రెడ్డి, పలువురు దర్జీలు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫ్రైడే డ్రై డే




**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాల మేరకు నగరంలో పెరుగుతున్న దోమలను అరికట్టేందుకు ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే ను ఈ శుక్రవారం 28వ డివిజన్ భాను నగర్ లో మలేరియా సిబ్బంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిలో ఉత్పత్తి అయిన దోమలను చూపించడమే కాకుండా వాటిని ఎలా అరికట్టాలి ప్రతి శుక్రవారం మన ఇంటి పరిసరాల్లో ఉన్న చిన్న చిన్న నీటి నిల్వలను ఎలా పారివేయాలి తద్వారా దోమలను ఎలా అరికట్టాలి వాటి నుండి అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి ఇలాంటి విషయాలపై మలేరియా సిబ్బంది స్థానికులకు తెలిపారు. అంతేకాకుండా దోమల నివారణకు తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జక్కంపూడి కాలనీలో గల కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను ట్రక్సర్ మిషన్ సహాయంతో, మధురానగర్ బుడమేరు వద్ద బోటులతో మలేరియా సిబ్బంది పరిశుభ్రపరచి నీటి ప్రవాహంలో ఎటువంటి అటకం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బయాలజిస్ట్ సూర్య కుమార్ నాయక్, మలేరియా సిబ్బంది ఆశా వర్కర్లు శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.




# రాంకో ప్రజాభిప్రాయ సేకరణలో వినతులపర్వం








**జగ్గయ్యపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** రాంకో సిమెంట్ ఫ్యాక్టరీ వారి జయంతిపురం ఈస్ట్ బ్యాండ్ లైవ్ స్టోన్ మైన్స్ సాలిన 1.2 మిలియన్ టన్నుల సున్నపురాయి ఉత్పత్తి కొరకు శుక్రవారం ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలుపుటకు అధికారులు యాజమాన్యాలతో కుమ్మక్కై పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి భయంకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేశారు అని కొందరు వాదన. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజల హక్కులను హరించే విధంగా, వారి గొంతుకలు నొక్కిన విధంగా అధికారులు, యాజమాన్యం తీరు కనిపిస్తుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రజాభిప్రాయ సేకరణ లో యాజమాన్యం వారు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో అధికారులు పర్యవేక్షణ లేకపోవడమే కారణం అని కొందరు అనుకుంటున్నారు. అంతేగాక యాజమాన్యాలు ప్రజాభిప్రాయ సేకరణలో ఈ ప్రాంతానికి ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీలు ఇవ్వడం కాని వాటి అమల కార్యరూపం దాల్చలేదు అని కొందరు అన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉందని ఆ సమస్యను కంపెనీ వారి పరిష్కరించాలని కోరారు. అలాగే సాంకేతిక పరిజ్ఞానంతో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అలాగే మైనింగ్ కోసం బ్లాస్టింగ్ సమయాల్లో చుట్టుపక్కల గ్రామాల వారికి సమాచారం ఇవ్వాలని సిఎస్ఆర్ నిధుల ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటి వాటి పర్యవేక్షించాలని కోరారు.ఈ విధంగా ఈ ప్రాంత ప్రజలు తమ అభిప్రాయాన్ని ఫ్యాక్టరీ వారికి అనుకూలంగా వ్యవహరిస్తూనే ప్రతికూల పరిస్థితులను అధికారులు ముందు ఉంచడం జరిగింది.కనుక ఇప్పటిక్కెనా జిల్లా అధికారులు ప్రజాభిప్రాయ సేకరణలో యాజమాన్యం వారు ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను కార్యరూపం దాల్చటంలో అధికార యంత్రాంగం ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# రాష్ట్ర బడ్జెట్ అంతా కేవలం అంకెల గారడీ

## సూపర్ సిక్స్ పథకాలకు నిధుల కేటాయింపు ఏదీ?

## కేటాయించిన పథకాలకూ అరకొర కేటాయింపులే...

## పామర్రు మాజీ శాసనసభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్



**పామర్రు ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** రాష్ట్ర శాసనసభలో శుక్రవారం ప్రవేశపెట్టిన 3.22 లక్షల కోట్ల బడ్జెట్ అంతా కేవలం అంకెల గారడీ మాత్రమేనని పామర్రు మాజీ శాసన సభ్యులు, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కైలే అనిల్ కుమార్ కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలకు అగ్రతాంబూలం అని కూటమి సర్కార్ చెబుతున్నప్పటికీ, బడ్జెట్ కేటాయింపుల్లో మాత్రం అనేక సంక్షేమ పథకాల ప్రస్తావన లేకపోవడం మరోసారి పేదప్రజలను ఈ కూటమి ప్రభుత్వం ఏ విధంగా మోసం చేసిందో అర్థమవుతుందన్నారు. కేటాయించిన కొన్ని పథకాలకు కూడా అరకొర కేటాయింపులే చేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు నీకు 15 వేలు నీకు 15వేలు అంటూ ఊకదంపుడు ప్రచారం చేసినా తల్లికి వందనానికి సంవత్సరానికి ఇంటికి ఒకరు చొప్పున 12 వేల కోట్లు, ఎంతమంది పిల్లలుంటే అందరికి ఇస్తానన్న తల్లికి వందనానికి 40 వేల కోట్లు కావాలి, కానీ ఈ ప్రభుత్వం 9,400 కోట్లు మాత్రమే కేటాయించారు. మరి అందరికి తల్లికి వందనం ఎలా ఇస్తారో అర్థం కాని పరిస్థితి అని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవకు కూడా కేటాయింపుల్లో భారీగా కోత విధించింది. రైతుకు రూ.20వేల చొప్పున ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చింది. ఈ పథకం కోసం రూ.10,400 కోట్లు అవసరం కాగా, రూ.6,300 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం అని ఊదరగొట్టిన ప్రభుత్వం, దీపం పథకానికి భారీగా కోత విధించిందని, 1.55 కోట్ల లబ్దిదారులను 90 లక్షలకు కుదించి బడ్జెట్‌లో రూ.4వేల కోట్లకుగానూ రూ.2,601 కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీలేని రుణం ఇస్తామని ప్రగల్భాలు పలికిన నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్లో దానికి రూపాయి కూడా కేటాయించలేదు. దీంతో లక్షలాదిమంది మహిళలను బాబు ఎప్పట్లానే మోసం చేశారని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎన్నికలముందు మహిళాశక్తి అంటూ ఇంటింటికి తిరిగి మహిళల్ని ఉద్ధరిస్తామంటూ గొప్పలు చెప్పి, ఇప్పుడు మహిళల్ని ఈ ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందన్నారు. మహిళల మహాశక్తి పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన ప్రతి స్త్రీకి ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఇస్తామని, మహిళలకు ఉచిత బస్సు పథకం మేనిఫెస్టోలో ప్రకటించింది. కానీ బడ్జెట్‌లో ఈ రెండు పథకాలకు కూటమి ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించకపోవడంతో ఈ ఏడాది మహిళలకు నెలకు రూ.1500, ఉచిత బస్సు ప్రయాణం లేదని తేలిపోయిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని కూటమి పార్టీలు ప్రకటించాయి. కానీ, బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చిన హామీని చంద్రబాబు ప్రభుత్వం విస్మరించింది. బడ్జెట్‌లో ఈ అంశానికి సంబంధించి ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం గమనార్హం అన్నారు. యువతను సైతం తన అబద్ధపు హామీలతో మోసం చేశారన్నారు. 20 లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పడంతో ఎక్కువశాతం యువత కూటమి వైపు మొగ్గు చూపారు. కానీ, నమ్మి ఓటేసిన నిరుద్యోగుల కోసం బడ్జెట్‌లో పైసా కేటాయింపు లేకపోవడం విస్మయానికి గురిచేస్తోందన్నారు. ఇవేకాక చంద్రన్న భీమా, ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు ఏటా 15000, జూనియర్ లాయర్లకు నెలకు 10,000, కాపు సంక్షేమం, పెళ్లికానుక లక్ష, ఇంకా అనేక సంక్షేమ పథకాలకు బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం పేదప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం ఎంత చిన్న చూపు చూస్తుందో అర్థమవుతోందని అనిల్ కుమార్ విమర్శించారు.

సంపద సృష్టిస్తా, పేద ప్రజలకు పంచిపెడతా అని ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ కేవలం కూటమి నాయకుల జేబులు నింపుకోవడానికి మాత్రమే పనిచేసేలా ఉందని, కక్ష పూరిత రాజకీయాలు, డైవర్షన్ పాలిటిక్స్ మీద పెట్టిన శ్రద్ధ కొంచెం బడ్జెట్ మీద పెట్టి ఉంటె రాష్ట్రంలోని పేదప్రజలకు కొంతైన న్యాయం జరిగేదని ఆవేదన వ్యక్తం చేశారు. వై యస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఎల్లవేళలా పోరాడతామని, కూటమి ప్రభుత్వపు అన్యాయపు పోకడలను ప్రజలలో ఎప్పటికప్పుడు ఎండగడతామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలు

**వత్సవాయి, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** మండలంలో మక్కపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. పాఠశాల స్థాయి నుంచే విజ్ఞాన శాస్త్రం పట్ల అవగాహన కలిగి సందేహాలను నివృత్తి చేసుకున్నప్పుడు మాత్రమే విద్యార్థులందరూ బుల్లి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని ప్రధానోపాధ్యాయుడు చిత్రాల వెంకటేశ్వరావు తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆయన ప్రారంభించిన అనంతరం సివి రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులకు సి.వి.రామన్ జీవిత విశేషాలను భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు దుర్గారావు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా జీవశాస్త్ర ఉపాధ్యాయుడు అజ్మీరు శ్రీనివాసరావు మాట్లాడుతూ సైన్సును కష్టంతో కాకుండా ఇష్టంతో నేర్చుకొని ఉన్నత శిఖరాల అధిరోహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రదర్శన విద్యార్థులు ఆసక్తికరంగా ఆలకించారు. జీవశాస్త్రానికి సంబంధించిన బొమ్మలను 10వ తరగతి విద్యార్థులు గీసి రంగులతో అలంకరించడం జరిగింది. మొదటి ద్వితీయ ద్వితీయ స్థానాలు వచ్చిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ పాపట్ల దేవ వర ప్రసాదరావు, డి. శ్రీనివాస్, షేక్. జాన్, రేవతి, నాగలక్ష్మి, కె. నాగలక్ష్మి, పిచ్చేశ్వరమ్మ, ఉమా, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా జాతీయ సైన్స్ డే..



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని గొల్లపూడి నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగా ఇన్నోవేషన్ ఒడిస్సె విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన శుక్రవారం నిర్వహించారు. భౌతిక శాస్త్రానికి కాంతి పుంజమైన రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజు జాతీయ సైన్స్ డే దినోత్సవం గా జరుపుకున్నారు ఈ ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర అనుసంధాన అధికారి (హైకోర్టు) ఆర్ఆర్ కళ్యాణ్, వెస్ట్ జోన్ ఏజీఎం హరీష్, జోనల్ కోఆర్డినేటర్ రోజా రాణి పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ప్రతిభను కనబరిచి ఎన్నో ప్రాజెక్టులను నూతన పద్ధతిలో ప్రదర్శించడం గొప్ప విషయం అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుండే శాస్త్రీయ పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. నేటి సమాజం శాస్త్రవేత్తల ఆవిష్కరణతోనే సౌకర్యాలను అనుభవిస్తుందన్నారు వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు శాస్త్రీయ భావాలను పెంపొందించుకోవాలని శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెతికి తీసే దిశగా నారాయణ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందు స్థాయిలో ఉండి కృషి చేస్తాయని తెలిపారు. కళ్యాణ్ కు ఏజీఎం హరీష్ రావు అభినందించారు. విద్యార్థులు చేసినటువంటి ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకుని విద్యార్థులు ఇలాంటి ప్రాజెక్టులు చేయటం ఎంతో సంతోషకరమన్నారు. నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ కె మాధవి లత మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా తరగతి గదిలో తెలుసుకుంటున్న పాఠ్యాంశాలను ప్రయోగాల ద్వారా మరింత విజ్ఞానాన్ని పొందాలన్నారు.

## టాప్-5 శాఖాహార ప్రోటీన్ వనరుల్లో బాదం



**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రపంచ ప్రోటీన్ దినోత్సవం సందర్భంగా, ఆల్మండ్ బోర్డ్ అఫ్ కాలిఫోర్నియా సహకారంతో నిర్వహించిన కొత్త యుగోవ్ సర్వేలో ఎక్కువ మంది భారతీయులు శక్తిని అందించడంలో, బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడంలో ప్రోటీన్ యొక్క ముఖ్యమైన పాత్రను గుర్తించారని తేలింది. భారతదేశంలోని 17 నగరాల్లో 4,300 మంది స్పందనదారులతో నిర్వహించిన ఈ సర్వేలో, ప్రతి ముగ్గురు భారతీయులలో ఇద్దరు బాదంపప్పులను అధిక ప్రోటీన్ కలిగిన చిరుతిండిగా గుర్తించినట్లు తేలింది. భారతదేశంలోని టాప్-5 ప్రోటీన్ ఎంపికల్లో బాదం స్థానం పొందిందని సర్వే వెల్లడించింది. ప్రోటీన్ యొక్క సహజ వనరుగా బాదంను గుర్తించారు. ముఖ్యంగా కాలిఫోర్నియా బాదంలో ఆరోగ్యకరమైన కొవ్వులు, డైటరీ ఫైబర్, మెగ్నీషియం, పొటాషియం, జింక్‌తో సహా 15 ముఖ్యమైన పోషకాలు ఉంటాయి.

## వచ్చే వారం మూడు సామ్‌సంగ్ గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌ల ఆవిష్కరణ

**విజయవాడ మేజర్ న్యూస్ :** వచ్చే వారం భారతదేశంలో మూడు కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేయడానికి సామ్‌సంగ్ సన్నాహాలు చేస్తోంది. గెలాక్సీ ఎ భారతదేశంలో సామ్‌సంగ్ యొక్క అత్యంత విజయవంతమైన స్మార్ట్‌ఫోన్ సిరీస్, సామ్‌సంగ్ ప్రతి సంవత్సరం లక్షలాదిగా ఈ ఫోన్లను విక్రయిస్తుంది. కొత్త గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు గత సంవత్సరం విడుదల చేసిన గెలాక్సీ ఎ 35, గెలాక్సీ ఎ 55 స్మార్ట్‌ఫోన్‌లకు వారసులుగా ఉంటాయి. యువ వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిన గెలాక్సీ ఎ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లు కొత్త డిజైన్, మెరుగైన మన్నిక, అధునాతన భద్రతను కలిగి ఉంటాయి. ఇవి సౌకర్యవంతమైన, సురక్షితమైన వినియోగదారు అనుభవాన్ని నిర్ధారిస్తాయి.

## 3 నుంచి సార్వత్రిక విద్యాపీఠం ఇంటర్ పరీక్షలు

**ఎన్‌టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** మార్చి 3వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం (ఏపీవోఎస్ఎస్) ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలు జరగనున్నట్లు ఎన్‌టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 15వ తేదీ వరకు జరిగే ఈ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లాలో జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు, విజయవాడలో మొత్తం 17 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

## యువకుడు ఆత్మహత్య



**కంచికచర్ల ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** కీసర గ్రామానికి చెందిన తలమాల సుధీర్ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కంచికచర్ల అగ్నిమాపక శాఖ సిబ్బంది సుదీర్‌ను బావిలో నుంచి పైకి తీసుకొచ్చారు. దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై రాజు తెలిపారు.

## నిర్దేశించిన మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలి

### సమన్వయకర్త డా. సుధారాణి



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల శాస్త్రవేత్తలు జిల్లాలో అన్ని మండలాల్లో మినుము పంటను క్షేత్ర సందర్శన చేయటం జరిగిందని కెవికె సమన్వయకర్త డా. సుధారాణి పేర్కొన్నారు. అధికముగా రసాయనా లతో పాటుగా బలం మందులను కలిపి పిచికారీ చేస్తున్నారన్నారు, తెల్లదోమ ద్వారా వ్యాప్తి చేసే పల్లాకు తెగులు యాజమాన్యంలో అధిక మోతాదులో రసాయన పిచికారీ చేస్తున్నారన్నారు. మినుములో పేనుబంక, ఎర్ర నల్లి ఉధృతి. అధిక మోతాదులో రసాయన మందులను పిచికారి చేయకూడదన్నారు. నిర్దేశించిన మోతాదులోనే మందులను మార్చి మార్చి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియచేశారు.

**CHANGE OF SURNAME**

I, **ATLURI VENKATESWARA RAO** S/o A. KRISHNA **RAO** (Late), Qualification : B.A., shall henceforth be known as **ATHALURI VENKATESWARA RAO** S/o A. Krishna Rao (Late).



## గన్నవరంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా కృష్ణాజిల్లా గన్నవరంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. గన్నవరంలో కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి పూల మాలవేసి టైలర్లు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ట్రైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్యవర్గసభ్యులు బి.వెంకటేశ్వరరావు, మల్లికార్జున, కె కృష్ణయ్య, డి.శ్రీనివాసరావు, బి సుబ్బారావు, బి వెంకట్రావు, రాజా, నాని, ఏసు, దేవిడ్, డిసిహెచ్.కృష్ణ, పాలయ్య బాబూలాల్, రాము, అన్వార్, ఈశ్వర్, బాండ్స్ వెంకటరమణయ్య, ఈశ్వర్ షాన్ భాష, భాష, సర్దార్ చాన్ బాషా, జీలకర్ర శ్రీను, ఆఫీస్, రామచంద్రరావు, వెంకన్న బాబు, రాంబాబు అశోక్, షేక్ బాజీ, మాలాద్రి, చిత్రగోపాల్, బి శ్రీను, ప్రసాద్ డి ఈశ్వర రావు, వెంకట్రావు, తూతాపూర్ వెంకట్రావు, లక్ష్మణ్, మురళి, రవి, శివాజీ, పి వెంకటేశ్వరరావు, రామ్మోహన్ రావు, విజయ్, రసీదు, వెంకటాద్రి, వలీ, భాష బ్రదర్స్, చిరంజీవి, పుల్లారావు, సుబ్రహ్మణ్యం, శ్రీ లక్ష్మీ, ఆదిలక్ష్మి, రామలక్ష్మి, విజయలక్ష్మి, రజిని, కుమారి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## టైలర్స్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** టైలర్స్ డే సందర్భంగా శుక్రవారం స్థానిక టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహానికి మండల టైలర్స్ యూనియన్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. టైలర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ఆకురాతి సూర్యప్రకాశ రావు మాట్లాడుతూ ధరించే దుస్తులతోనే మనిషికి అందం, హూందాతనం లభిస్తాయని, వస్త్రాన్ని కళాత్మకంగా తీర్చిదిద్దే టైలర్స్‌కు ఆదరణ తగ్గిపోయిందని, అలాగే రెడీమేడ్ వస్త్ర ప్రపంచం వలన నేడు పనులులేక టైలర్స్ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, ప్రభుత్వం టైలర్స్ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.శంకర్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.లక్ష్మణరావు, కోశాధికారి కళివరపు రంగారావు, సభ్యులు బాజీ, మురళి, వి. జగన్మోహనరావు, శీను, ఆదినారాయణ, బర్ర వెంకటేశ్వర్లు, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## టైలర్‌ని ఘనంగా సన్మానించిన వాసవి క్లబ్ సభ్యులు



**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా కృష్ణాజిల్లా గన్నవరంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. టైలర్స్ దేని పురస్కరించుకుని గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ అన్నపూర్ణ నిలయం కాంప్లెక్స్ లో ఉన్న క్లాసిక్స్ టైలర్ అధినేత టైలర్ షేక్ ముజీవుల్లాని టైలర్స్ డే సందర్భంగా వారి సేవలను గుర్తించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులతో పాటు ప్రెసిడెంట్ కందగడ్డల నాగరాము, సెక్రెటరీ మదుపల్లి విద్యాసాగర్, ట్రెజరర్ తిరువీధుల పృథ్వీరాజ్, అనిల్ మణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ రచ్చబండ నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్



**తోట్లవల్లూరు ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన ఎన్టీఆర్ రచ్చబండ పనులు పూర్తి కావడంతో అధికారులతో కలిసి గ్రామ సర్పంచి మూడే శివశంకర్ రావు శుక్రవారం పరిశీలించారు. గ్రామపంచాయతీ నిధులు 3.10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ రచ్చబండ నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ కె.శివశంకర్, పంచాయతీరాజ్ ఏఈ కె.శరాబంది రాజు, గ్రామస్తులు నాగేశ్వరరావు, సాంబయ్య, వీర్రాజు, కుటుంబరావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి రిమార్క్ లేకుండా, ఆరోగ్యంగా పదవీ విరమణ పొందడం అదృష్టం

### జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో పనిచేసే శుక్రవారం పదవీ విరమణ పొందుతున్న ఏ ఎస్ ఐ ఎల్.వీరాంజనేయులుకి జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు,, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వి.వి. నాయుడు, ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ బి. సత్యనారాయణ తో కలిసి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.పదవీ విరమణ చెందుతున్న ఏ ఎస్ ఐ తో ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ మొదటిగా వారు ఏ సంవత్సరంలో పోలీస్ శాఖలోకి ప్రవేశించినది, ఏ ఏ ప్రదేశాలలో విధులు నిర్వర్తించినది, వారి కుటుంబ స్థితిగతులు,పిల్లల చదువులు, ఆరోగ్యం ఇతర అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు.ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి తప్పదని, మీరు మీ,విధి నిర్వహణలో కనపరిచిన సమయస్ఫూర్తి అధర్శనీయమని అన్నారు. మీరు ఇంత నిబద్ధతగా విధులు నిర్వర్తించారు అంటే దాని వెనక మీ సభ్యుల తోడ్పాటు ఎంతో ఉందని,వారి తోడ్పాటు వల్లనే మీరు ఇంత విజయవంతంగా మీ సర్వీసును పూర్తి చేశారని తెలిపారు.మీకు ఏ సమస్య ఉన్నా, ఏ సహాయం కావాలన్నా నన్ను నేరుగా సంప్రదించవచ్చని, పోలీస్ శాఖ యొక్క తలుపులు ఎప్పుడు మీ కోసం తెరిచే ఉంటాయని, సహాయం అందించడానికి పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని తెలిపారు.ఆయన సతీమణి అన్నపూర్ణ తో కలిపి సన్మానించి,దుస్సాలువాతో సత్కరించి,మెమెంటో ను అందజేసి, అభినందనలు తెలిపి,ఆత్మీయ వీడ్కోలు పలికారు.




## నీటి సమస్యను పరిష్కరించండి మహాప్రభో!

### కూరాడ లాకుదిగువ వాసులు రామాలయం వద్ద నిరసన

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం కురాడ గ్రామంలో లాకు దిగువ ప్రాంతంలో గడిచిన 20 రోజుల నుంచి నీళ్లు రావడం లేదని లాకుదిగువ రామాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైఎస్సార్సీపీ కార్యదర్శి కోటప్రోలు నాగు ప్రజా సమస్యల పరిష్కారంలో కూరాడ పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తున్నామని, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు చొరవచూపి కూరాడ నీటి సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో గిరాడ లక్ష్మి, మోటేపల్లి స్వామి, మేడిశెట్టి కుమారి, కేతరాజు రత్నకుమారి, మేడిశెట్టి శ్యామల రావు, మోటేపల్లి బేబీ, మోటేపల్లి నాగప్రియ, తాటాకుల ధనలక్ష్మి, సాయన ప్రభావతి, శేషం కన్యా కుమారి, ఎండి హమరున్నీసా, ఎండి శాలిని, పందిరి రాంబాబు, సాయన రత్తయ్య, ఆత్మకూరి వరలక్ష్మి, గల్లా పోతురాజు, గోపిశెట్టి మృత్యుంజయుడు, శేషం వెంకన్న, గోపిశెట్టి శేషగిరి, గళ్ళ భద్ర కుమారి, విన్నకోట లక్ష్మీ, మేడిశెట్టి రామానుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

### రూ.45 లక్షలతో మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో

# మౌలిక వసతులు

### జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులు రూ.45 లక్షలతో మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశమై మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో పరిస్థితులను వివరిస్తూ ఆసుపత్రికి రోగుల తాకిడి పెరుగుతున్న దృష్ట్యా అదనంగా మంచాలు, ఎక్సరే వైద్య పరికరాలు, ఆపరేషన్ థియేటర్లో బెడ్లు, టేబుళ్ళు, ఐసియు బెడ్లు వంటివి అవసరం ఉందని కలెక్టర్కు తెలిపారు. రూ.20 లక్షలతో ఎక్సరే సీఆర్ సిస్టమ్, అదేవిధంగా మిగిలిన పరికరాల కొనుగోలుకు మరో రూ.25 లక్షల సిఎస్ఆర్ నిధులు మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మచిలీపట్నం సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి ఆశాలత, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం జయకుమార్, సిపిఓ గణేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు భరోసానిచ్చిన రాష్ట్ర బడ్జెట్

### టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల వారికి భరోసానిచ్చే విధంగా ఉందని మాజీ డిప్యూటీ స్పీకర్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ అన్నారు. ఎన్నికలకు ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల అమలుకు బడ్జెట్లో ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.అలాగే గ్రామాల అభివృద్ధికి ముఖ్యంగా తాగునీటికి రోడ్ల అభివృద్ధికి కూడా ప్రభుత్వం 18,847 కోట్లు కేటాయించి ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని వ్యాస్ గుర్తు చేశారు. గన్నవరం విమానాశ్రయం అభివృద్ధి మచిలీపట్నం పోర్టుతో పాటు భావనపాడు కృష్ణపట్నం రామయపట్నం భోగాపురం పోర్టులకు కూటమి ప్రభుత్వం రూ.605కోట్ల నిధులు కేటాయించడం అభినందించదగ్గ విషయం అన్నారు.బడ్జెట్ రూపకల్పనకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లతో పాటు, మంత్రివర్గ సభ్యులను, బూరగడ్డ అభినందించారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవ వేడుకలు




**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** స్థానిక గుడ్లవల్లేరు ఎ.ఎ.ఎన్.ఎమ్, వి.వి. ఆర్.ఎస్.ఆర్ (ఇం.మీ.) హైస్కూల్లో 38వ జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన జంగం సునీల్ కుమార్, (అండర్ సెక్రటరీ సి.బి.ఎస్.ఇ చెన్నై) విద్యార్థులను ఉద్దేశించి 2025లో భారత ప్రభుత్వం సైన్స్ డే థీమ్ "ఎంపవరింగ్ ఆఫ్ ఇండియన్ యూత్ ఫర్ గ్లోబల్ లీడర్ షిప్ ఇన్ సైన్స్ ఇన్నోవేషన్ ఫర్ వికసిత్ భారత్" గురించి విద్యార్థులకు తెలియజేసి శాస్త్ర సాంకేతిక విద్య ఆవశ్యకతను, సైన్స్ పట్ల ఆసక్తిని కనబరిచేవిధంగా విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు గ్రామ ప్రముఖులు జంగం మోహన్ రావు, ఎస్. పరంధామయ్య, సొసైటీ వైస్ ప్రెసిడెంట్ వెంకట కృష్ణారావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల సైన్స్ నమూనాలు, పాటలు, నృత్యాలు, స్కిట్స్ అందరిని అలరించాయి. వివిధ పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సాతులూరి లీనా, వైస్ ప్రిన్సిపాల్ జి.సత్యబాబు, డైరెక్టర్ ఎన్. శ్రీనివాసమూర్తి, సైన్స్ టీచర్స్ సి.హెచ్.వెంకటలక్ష్మి, జి.జ్యోతి, జె.నాగార్జున, ఫిబే, ఆర్. లక్ష్మి సాయి కుమారి, ఆషాఅజిత్, బి.ఇంద్రాక్షి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా జాతీయ దినోత్సవం



**ఏకొండూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని రామచంద్రపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయసైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థులు వివిధ విజ్ఞానశాస్త్ర నమూనాలను ప్రదర్శించారు. అనంతరం సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సైన్స్ ఉపాధ్యాయులు ఎం.బసవయ్య, ఏ.రవీంద్రబాబు విజ్ఞానశాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.సాయిబాబు బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సంగమేశ్వర స్వామి హుండీ లెక్కింపు 11,75,072 ఆదాయం

**ముగింపు సందర్భంగా ఘనంగా పూర్ణాహుతి.. భారీగా పాల్గొన్న భక్తులు**





**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరుగాంచిన నందిగామ మండలం దాములూరు కూడలి గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతీ సహిత శ్రీ సంగమేశ్వర స్వామి మహాశివరాత్రి తిరణాల మహోత్సవాలకు రూ.11,75,072లు ఆదాయం వచ్చిందని ఆలయ ఈవో నారాయణ నంసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు, శుక్రవారం ఆలయ ప్రాంగణంలో హుండీ కానుకల లెక్కింపు నిర్వహించారు, స్వామివారి పూజా టిక్కెట్లు ద్వారా రూ.5,88,060లు స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.4,39,727లు, స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో కానుకలు చదివింపులు ద్వారా రూ.16,285లు, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా రూ.89,000లు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకుని హక్కు ద్వారా రూ.42,000లు వెరసి రూ.11,75,072ల ఆదాయం వచ్చింది ఈ ఉండి కానుకలు లెక్కింపులో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ పవన్ కళ్యాణ్ ఆలయ ఈవో నారాయణ నరసింహామూర్తి, ఉత్సవ కమిటీ సభ్యుడు గింజుపల్లి శ్రీనివాసరావు, దాములూరు సర్పంచి గాదెల వెంకట రామారావు, పలు స్వచ్ఛంద సంస్థ సభ్యులు భక్తులు పాల్గొన్నారు. కూడలి సంగమేశ్వర స్వామి తిరణాల ముగింపు సందర్భంగా పూర్ణాహుతి పూజల్లో భక్తుల భారీగా పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్

**వ్యవసాయం, నీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వటం హర్షణీయం**

**సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "ఆళ్ళ"**



**హనుమాన్ జంక్షన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో 3,22,359 కోట్లతో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమానికి, అభివృద్ధికి, హామీల అమలుకు సమ ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర నిర్మాణానికి బాటలు వేసేలా వుంద ని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, జలవనరుల రంగ నిపుణులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై స్పందిస్తూ ఈరోజు మధ్యాహ్నం విజయ వాడలోని సాగునీటి వినియోదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర కార్యాలయం నుండి పూర్తి వివరాలతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ వై.సి.పి. చేసిన విధ్వంసాలనుంచి వ్యవస్థలను పునరుద్ధరిస్తూ అనేక సవాళ్ళను, సంక్షిప్త పరిస్థితులను అధిగమించి రాష్ట్రాన్ని పునర్నిర్మించేలా బడ్జెట్ ను రూపొందించిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ బడ్జెట్ లో రైతులకు అతి ముఖ్యమైన జలవనరుల శాఖకు 18,019 కోట్లు, పోలవరం ప్రాజెక్టు కోసం 6,705 కోట్లు, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా 48,341 కోట్లతో ప్రవేశపెట్టిన వ్యవసాయ బడ్జెట్ అందులో అన్నదాత సుఖీభవ, పి.ఎం. కిసాన్ పథకం అమలుకు 9400 కోట్లు, ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకానికి 12,773 కోట్లు, ఉపాధి హామీకి 6,026 కోట్లు కేటాయించటం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. అట్లాగే పాఠశాల విద్యాశాఖకు 31,805 కోట్లు, గ్రామాల అభివృద్ధి కొరకు పంచాయితీ రాజ్ శాఖకు 18,847 కోట్లు, జలజీవన్ మిషన్ కు 2,800 కోట్లు, ఇంధన శాఖకు 13,600 కోట్లు, ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లకు 27,518 కోట్లు, తల్లికి వందనం కోసం 9,407 కోట్లు కేటాయించటం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్ వలన సాగుకు అవసరమైన పెట్టుబడి ఎతుక్కోనవలసిన అవసరం లేకుండా ప్రభుత్వమే సహకారం అందించటం కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతల్లో రైతు సంక్షేమమే ప్రాధాన్యత అనే విషయం ఈ బడ్జెట్ కేటాయింపుల ద్వారా మరోసారి స్పష్టమైందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించి, పంటలకు మద్దతు ధర కల్పించేలా, రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచేలా కేటాయింపులు జరపటం చారిత్రాత్మకమన్నారు. అలాగే ఈ బడ్జెట్ లో విద్య, సాగునీటి రంగం, ఐ.టి., పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనవంటి ఇతర రంగాలకు భారీ కేటాయింపులు చేయటం హర్షణీయమన్నారు. 2014-19 మధ్య టి.డి.పి. ప్రభుత్వం మూలధన వ్యయం కోసం 59 శాతం ఖర్చు చేస్తే 2019-24 మధ్యలో వై.సి.పి. ప్రభుత్వం కేవలం 22 శాతం ఖర్చు చేసిందని, జగన్ పాలనలో మూలధన వ్యయం 60 శాతానికి తగ్గిందని మూలధన వ్యయానికి ఖర్చు పెట్టకపోతే రాష్ట్ర ఆర్థిక వృద్ధి ఉండదనే ప్రాథమిక సూత్రాన్ని పాటించి ప్రస్తుత బడ్జెట్లో మూలధనం వ్యయం నిధులు పెంచి 40,635 కోట్లు కేటాయించడం జరిగింది అన్నారు.

# సుజనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**మున్సిపల్ ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి**



**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** సుజనా ఫౌండేషన్ మహిళా సాధికారత కేంద్రం, నందిగామలో వివిధ కోర్సులలో శిక్షణ పొందుతూ మహిళలు వారి జీవన ప్రమాణాలు మెరుగుపరుచుకుంటున్నారని సృజన ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని నందిగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అన్నారు. డాన్ బోస్కో కాంప్లెక్స్ చైతన్య కాలేజీ ఎదురుగా ఉన్న సుజన ఫౌండేషన్ కేంద్రాన్ని స్థానిక నేతలతో కలిసి సందర్శించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ ఉద్యోగులకు ప్రస్తుత పరిస్థితుల్లో వారి విద్యా నైపుణ్యాలను బట్టి తమ సంపాదన తమ సంపాదించుకుంటూ ఆనందంగా జీవించుటకు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, గార్మెంట్స్ రంగంలో కేవలం స్వల్ప వ్యవధిలో శిక్షణ పొందే అవకాశం ఇది సుజనా ఫౌండేషన్ వారు కల్పించారన్నారు. కోర్సులలో అడ్వాన్స్ టెక్నాలజీ పై శిక్షణ వయోపరిమితికి సంబంధం లేకుండా టైలరింగ్లో అనుభవం కలిగిన ఇన్స్ట్రక్టర్ చే శిక్షణ ఇవ్వబడుతుందని 20% థియరీ, 80% ప్రాక్టికల్ ఉంటాయని తెలిపారు. శిక్షణ కల్పించడం శిక్షణ కాలం పూర్తి అయిన తర్వాత సంస్థ వారు సర్టిఫికెట్ ఇస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్థానిక శాసన సభ్యులు తంగిరాల సౌమ్య నేతృత్వంలో మహిళా సాధికారతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సృజన ఫౌండేషన్ సీఈవో వీరమాచినేని కిరణ్ కోఆర్డినేటర్ కొంగర దుర్గాప్రసాద్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఉదయ్ కిరణ్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.




## దువ్వాడ శ్రీనివాస్ నీ నాలుక చీరుస్తాం

**పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి**



**నందిగామ, జనవరి 28, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 50 కోట్ల రూపాయలు తీసుకొని మౌనంగా ఉంటున్నారని అబద్దపు అభియోగాలను చేస్తూ అనత్యాలు పలుకుతున్న దువ్వాడ శ్రీనివాస్ నాలుక చిరుస్తామని నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి. ఈ సందర్భంగా రమాదేవి హెచ్చరించారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో మీరు అంధకార ఆంధ్ర ప్రదేశ్ గా చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్ది అభివృద్ధి పదంలో అడుగులు వేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి అడ్డుపడటానికే ప్రతిపక్ష హోదా ఆశిస్తూ స్వార్థ రాజకీయాలు చేస్తున్న వైసిపి పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. 18 మంది సభ్యులు లేని మీరు ప్రతిపక్ష హోదా కోరుకోవడం మీ అవివేకానికి ఇదొక నిదర్శనంగా భావిస్తున్నాము. గత ఐదు సంవత్సరాలుగా మీ పాలన చూసి ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. ఇప్పటికీ మీరు బుద్ధి తెచ్చుకోకుండా ఇలాంటి మాటలు మాట్లాడితే భవిష్యత్తులో కేవలం ఒక్క సీటు మాత్రమే మీకు ఇచ్చి మరోసారి ప్రజాగ్రహం ఎలా ఉంటుందో చూపెడతారని రమాదేవి అన్నారు. గవర్నర్ ప్రసంగం జరుగుతుంటే ప్లకార్డులు పట్టుకొని నిండు సభలో సభా గౌరవాన్ని తుంగలో తొక్కి మీరు చేసిన చర్యను రాష్ట్రంలోని ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు. ఈ చర్యకు తగిన శాస్తి మీకు జరిగే తీరుతుందని రమాదేవి హెచ్చరించారు.

## మేధో వికాసంతో విద్యా వికాసం




**వీరులపాడు, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** చిన్నారుల మానసిక వికాసం సరైన దిశలో ఉన్నప్పుడు వారిలో విద్య ఉన్నతంగా వృద్ధి చెందుతుందని ఏకత్వ పాఠశాల డైరెక్టర్ డా.అమరనేని మనోజ్ అన్నారు. "జాతీయ సైన్స్ దినోత్సవాన్ని" పురస్కరించుకొని పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన అకాడమిక్ ఫెయిర్ అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన పలు సైన్స్, కంప్యూటర్, గణిత ప్రాజెక్టులు విద్యార్థుల ప్రతిభకు, ఉపాధ్యాయుల బోధనా శైలికి పట్టం కట్టాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మండల విద్యాశాఖాధికారి పాల్ కెనడీ మాట్లాడుతూ...విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలపై సరైన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్టులను పరిశీలించి, వాటి పని తీరు, ఉపయోగాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ అమరనేని రమేష్ బాబు, ప్రధానోపాధ్యాయురాలు అడపా నాగ సూర్యావతి, డైరెక్టర్ అమరనేని సింధూర, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి తండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అవనిగడ్డ బాలక్రిష్ణను సన్మానించిన యండీఓ, సిహెచ్.వెంకటేష్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న అవనిగడ్డ బాలక్రిష్ణ, శుక్రవారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా వారికి యం డీ ఓ సీ హెచ్ వెంకటేష్ ఘనంగా సన్మానము చేసినారు.వారికి అధికారులు, ఉద్యోగులు, పంచాయితీ కార్యదర్శులు పదవి విరమణ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డీఆర్కే.శర్మ, ఇ.ఓ.పి.ఆర్ ఆర్ డి ఎ.బాలకృష్ణ, సీనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, మచిలీపట్నం మండల పంచాయితీ కార్యదర్శుల అధ్యక్షులు, జె.రాధాకృష్ణన్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## లక్ష మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** మండలంలోని, జయంతిపురం రాంకో సిమెంట్స్ కంపెనీ వారి ఈస్ట్ బ్యాండ్ స్టోన్ మైన్స్ విస్తరణకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయభాను మాట్లాడుతూ గత నాలుగు దశాబ్దాలుగా నడపబడుతున్న రాంకో సిమెంట్స్ కంపెనీ మండల పరిధిలోని పట్టణ, గ్రామాలకు ఉపాధి, ఇతర సేవ కార్యక్రమాల్లో ముందు వరసలో నిలుస్తుందని అన్నారు.అలాగే ఈ రోజు ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్న లైమ్ స్టోన్ గనులకు సంబంధించి పర్యావరణంకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా లక్ష మొక్కలను పరిసర ప్రాంతాలలో నాటాలని కోరారు. తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలో జరిగిన పబ్లిక్ హియరింగ్లో రాంకో సిమెంట్స్ యాజమాన్యాన్ని స్థానిక యువతకు ఉపాధి నైపుణ్యం కొరకు సిమెంట్ టెక్నాలజీ కి సంబంధించిన ఒక ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణం చేయవలసినదిగా కొరడమైనది. కానీ ఇంతవరకు ఎలాంటి కార్య రూపం దాల్చలేదని తెలిపారు. ఈ ప్రాంతం వారి శ్రేయస్సు కొరకు కంపెనీ యాజమాన్యం వారు ఒక ఇంజనీరింగ్ కళాశాల, ఒక అందమైన ఆహ్లాదకరమైన పార్కు, లక్ష మొక్కలను చుట్టుప్రక్కల ప్రాంతాలలో పెంచాలని కోరారు.

## చేగు విద్యాలయంలో ఆకట్టుకుంటున్న రామాయణ కథ చిత్రరూప ప్రదర్శన



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** పట్టణంలో చేగు విద్యాలయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎం గాయత్రి ఒకటిన్నర సంవత్సరాలు శ్రమించి 56 ప్రధాన ఘట్టాలతో రామాయణ కథ కు చిత్రరూపం రచించింది. చేగు విద్యాలయం యాజమాన్యం, ప్రిన్సిపాల్ నరసింహారావు ప్రోత్సాహంతో, ఉపాధ్యాయులు రామానుజాచార్యులు ప్రత్యక్ష పర్యవేక్షణలో దృశ్య రూపాన్ని ఇచ్చిన గాయత్రిని పలువురు అభినందించారు. రామాయణంలోని ప్రతి ఘట్టానికి సుందర దృశ్య రూపాన్ని ఇచ్చి కన్నుల పండుగగా చిత్రీకరించిన గాయత్రీ ప్రశంసలు వెలువెత్తాయి. చేగు విద్యాలయంలో 56 ఘట్టాలను ఒకే చోట ప్రదర్శనగా ఏర్పాటు చేయగా తిలకించిన తల్లిదండ్రులు, విద్యా ర్థులు పులకించి పోయారు. వేనోళ్ల ప్రశంసలందుకున్న గాయత్రిని అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాత య్య), విద్యాలయం మేనేజ్మెంట్ కొత్త మాసు రామారావు, తాడేపల్లి సోమేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పాత భూమి కోడు డ్రైన్కు అక్రమంగా తూములు ఏర్పాటు





**నందివాడ, మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని పోలసివారిపాలెం – రామాపురం సరిహద్దులో పాత భూమికోడు డ్రెయిన్ కు అక్రమంగా తూములు ఏర్పాటు చేసి చేపల చెరువుకి రహదారి ఏర్పాటు చేస్తున్నారు. డ్రెయిన్ కరకట్టలనే చేపల చెరువుల కరకట్టలుగా కలిపేసి చేపల చెరువులు తవ్వడంతో ఇప్పటికే ఈ డ్రెయిన్ పూడుకుపోయి మందగించి నీటి ప్రవాహం, ఆగిపోయి కుచించుకు పోయింది. డ్రెయిన్ అడ్డంగా అక్రమంగా తూములు ఏర్పాటుతో ఇప్పుడు మరింతగా నీటి ప్రవాహం మందగించి ఇబ్బందులు తప్పవని ఎగువ ప్రాంతాల రైతుల ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా డ్రైనేజ్ అధికారులు తక్షణం స్పందించి అక్రమ నిర్మాణాన్ని తొలగించకపోతే చిన్నపాటి వర్షాలకి కూడా చుట్టుపక్కల ప్రాంతాలు నీట మునిగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సామాన్యుల సంతోషానికి ప్రతిబింబం నూతన బడ్జెట్

### ఎమ్మెల్యే కుమార్ రాజా

**పామర్రు ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ సామాన్యుల సంతోషానికి ప్రతిబింబం గా ఉందని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. గురువారం శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా నూతన బడ్జెట్ ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రధానంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, అణగారిన వర్గాల కోసం ఈ బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు చేయడం హర్షణీయమన్నారు. బీసీలకు ప్రత్యేకంగా 42 వేల కోట్ల రూపాయలు కేటాయించడం బీసీలపై తమ ప్రభు త్వానికి ఉన్న అభిమానాన్ని గుర్తు చేస్తోందన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు కూడా ప్రభుత్వం కేటా యించిన నిధులు గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉన్నాయని, ఆయా వర్గాల ప్రజలను ఆదుకోవడమే లక్ష్యంగా నూతన బడ్జెట్ ఉందన్నారు. మధ్య తరగతి, కింద తరగతి ప్రజల పిల్లలు చదువుకునే పాఠశాలలకు ఉచిత విద్యుత్తు అందించడం ద్వారా మెరుగైన విద్యా ఫలితాలను సాధించే అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే తల్లికి వం దనం పథకానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఎంత మంది చదువుకునే పిల్లలు ఉన్నా అందరికీ 15వేల రూపాయల వంతున వచ్చే విద్యా సంవత్సరం నాటికి వేసేందుకు తగిన ప్రణాళికతో కేటాయింపులు చేయడం అభినందనీయమన్నారు. తమ ప్రభుత్వం రైతులకు ఇచ్చే ప్రాధాన్యత క్రమంలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి రైతులపై తమకు ఉన్న ప్రేమను తమ ప్రభుత్వం చాటుకుందన్నారు. మహిళలకు దీపం 2 పథం కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించేందుకు కూడా ప్రత్యేకంగా నిధులను కేటాయించడం తమ మంచి ప్రభుత్వానికి తగిన గుర్తింపుగా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈ



బడ్జెట్ను రూపొందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ లకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా కృతజ్ఞతలు తెలిపారు.

# సినాగ్రో ఫుడ్స్ ఫ్యాక్టరీ పై విజిలెన్స్ దాడులు






**జగ్గయ్యపేట ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** మండలంలోని గండ్రాయి గ్రామ పరిధిలో ఉన్న సినాగ్రో ఫుడ్ ఫ్యాక్టరీ పై విజయవాడ విజిలెన్స్ ఎస్పీ ఆదేశాల మేరకు సీఐ ఉమర్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఫ్యాక్టరీ యాజమాన్యం వారు నాసిరకం నిత్యవసర వంట సరుకుల ఉత్పత్తులను తయారుచేసి ప్రభుత్వ అనుమతులు లేకుండా విక్రయించడం జరుగుతుందని దీని వలన ప్రజల ఆరోగ్య ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనే పరిస్థితి ఉంటుందని వారు తెలిపారు. గ్రామస్తులు ఇచ్చిన రహస్య సమాచారం మేరకు ఈ ఫ్యాక్టరీ పై దాడులు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ దాడుల్లో నవిముకి పేరుతో వంటకాలలో ఉపయోగించే నిత్యవసర సరుకులైన పసుపు, కారం, ధనియాల పొడి, మసాలా పొడి పచ్చళ్ళు తదితర నిత్యవసర సరుకులను ప్యాకింగ్ చేసి సప్లై చేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక నాలుగు రకాల దినుసులకు అనుమతులు తీసుకొని



సుమారు 51 రకాల వంట సరుకులను అక్రమంగా తయారుచేసి విక్రయిస్తున్నట్లు దాడుల్లో బయటపడినట్లు వారు తెలిపారు. వీరికి 2017 వరకే సరుకులను విక్రయించే లైసెన్స్ ఉన్నప్పటికీ వారు ఇప్పటివరకు ఎటువంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా తమ వ్యాపారాలను నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. ఈ విధంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా నాసిరకం వంట సరుకులను తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం వాడుతున్న కంపెనీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో డిప్యూటీ కమర్షియల్ టాక్స్(డిసిటిఓ) అధికారి ప్రవీణ్ కుమార్, లీగల్ మెట్రాలజీ తూనికలు కొలతలు అధికారి సులేమాన్, ఫుడ్ సేఫ్టీ అధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి స్కూల్లో ఫౌండర్స్ డే జాతీయ సైన్స్ దినోత్సవం



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** పాఠశాల వ్యవస్థాపకులు కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు ఐదవ వర్ధంతి పురస్కరించుకొని స్కూల్ ఫౌండర్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ తన తండ్రి ఈ ప్రాంతంలో విద్యాభివృద్ధికి చేసిన కృషిని ఎల్లవేళల మదిలో ఉంచుకుంటూ ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. 1974లో చిన్నగా ప్రారంభమైన ఈ పాఠశాల నేడు దిన దిన ప్రవర్ధమనమౌతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న అనేక మంది విద్యార్థులను తయారు చేస్తూ అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను పొందడం గర్వకారణం అని తెలిపారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కీర్తిశేషులు కొమ్మారెడ్డి వెంకటేశ్వరావు తో ఉన్న అనుబంధాన్ని అనుభవాలు వివరించారు. అనంతరం శాస్త్ర వేత్త నోబుల్ బహుమతి గ్రహీత సి.వి రామన్ జయంతి పురస్కరించుకొని పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను సైన్స్ ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి.వి.రామన్ చిత్రపటానికి కొమ్మా రెడ్డి కిషోర్ పూలమాలవేసి నివాళులర్పించారు. జాతీయ సైన్స్ దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులకు సైన్స్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఫిబ్రవరి నెలను సైన్స్ నెలగా పరిగణించి ఈ నెల మొత్తం విద్యార్థులు స్కూల్ అసెంబ్లీలో వివిధ శాస్త్రవేత్తల వారి పరిశోధనల గురించి వివరించారు. విద్యార్థులు తయారుచేసిన సుమారు 600కు పైగా వివిధ సైన్స్ వర్కింగ్ మెడల్స్ ను పాఠశాల ఆవరణలో నిర్మించిన సైన్స్ ఎక్స్ లో ప్రదర్శించన అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ సెక్రెటరీ, కరస్పాండెంట్ కె ఎస్ వి జి శోభ స్కూల్ హెచ్.ఎం. శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### సైన్స్‌లో రోజు రోజుకు

## విప్లవాత్మకమైన మార్పులు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సైన్స్ లో రోజు రోజుకు విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి అని రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరావు పేర్కొన్నారు. ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యములో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విదేశీయులకు ధీటుగా భారతీయులు శాస్త్రవేత్తలు ఎందరో ఆవిష్కరణలు చేశారని అందులో సర్ సివి రామన్ అగ్రగణ్యులు అని చెప్పారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తొలుత సివి రామన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, రసాయన శాస్త్ర విభాగ అధిపతి డా. సుజాత, పలువురు ఆచార్యులు, సహాయ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యమే ప్రభుత్వం లక్ష్యం

## యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** కృష్ణలంక ప్రాంతం అంటే రోజువారి పని చేసుకునేవారు, శ్రమజీవులు అధికంగా ఉండే ప్రాంతం, వారంతా కూడా పేదవారని వారందరికీ ఆరోగ్యం అందుబాటులో ఉంచేలా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. శుక్రవారం ఉదయం 22వ డివిజన్ కృష్ణలంక ధోబికానా సెంటర్ వద్ద గల ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లో స్థానిక టిడిపి నాయకులు పాలిశెట్టి అన్నారావు అందజేసిన రూ. 20 వేలతో కొనుగోలు చేసిన హాస్పిటల్ బెడ్ షీట్లు, కటన్ సీట్లను, గడియారాన్ని గద్దె క్రాంతి కుమార్ చేతుల మీదుగా ఆయుష్మాన్ భవ హెల్త్ కేర్ సెంటర్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కృష్ణలంక ప్రాంతాల్లో నివాసం ఉండే వారంతా పేదవారిని కాబట్టి వారికి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే ఇక్కడ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్కు వస్తారన్నారు. అందువల్ల ఈ ధోబిఖానా వద్ద ఉన్న ప్రభుత్వ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్ని రకాలుగా కృషి చేస్తున్నారన్నారు. ఇక్కడకు వచ్చే పేద ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను, సొంత నిధులతో కల్పిస్తున్నామన్నారు. వైద్యాధికారులకు ఇంజక్షన్స్ ఇతర మెడిసిన్స్ కొరత లేకుండా చూడాలని చెప్పామన్నారు. గతంలో గద్దె రామ్మోహన్ సొంత నిధులతో ఈ హెల్త్ కేర్ సెంటర్కు వాటర్ కూలర్ అందించడం జరిగిందన్నారు. ఈరోజు పలిసెట్టి అన్నారావు నేతృత్వంలో ఆయన సహకారంతో బెడ్ షీట్స్, కటన్ లు తదితర వస్తువులు అందజేయడం జరుగుతుందన్నారు.. తెలుగుదేశం పార్టీలో పై నుంచి కింద స్థాయి వారి వరకు ఎల్లప్పుడు కూడా ప్రజాసంక్షేమానికి కట్టుబడి చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. ఇవన్నీ అందించినందుకు అన్నారావు ఆయన ఫ్రెండ్స్ వారిని గద్దె క్రాంతి కుమార్ అభినందించారు. గద్దె రామమోహన్ ఇక్కడ దోబీ ఖానాలో ఒక షెడ్ నిర్మాణం, వాటర్ బోర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇక్కడ వారు మరొక షెడ్ నిర్మాణం అడగడం జరిగింది. అలాగే దోబీ ఖానా మొత్తానికి రాత్రిపూట వెలుతురు కోసం రెండు పెద్ద సైజు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అధికారులతో మాట్లాడి ఇవన్నీ చేయించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది అన్నారావు, వేముల దుర్గారావు, మోటేపల్లి చిన్నా, వేములపల్లి రంగారావు, తోట శ్రీను, బాలబొమ్మ రంగా, తగరంపూడి మల్లి, యాళ్ళు వెంకట దుర్గారావు, సిద్దాబత్తుల అప్పలరాజు, పైడి మోహన్ రావు, పందిరిపిల్లి గొవింద్, అటో మల్లేశ్వర రావు, కెంగువ వెంకట రమణ మిరపల్లి సంజివి, ఏడుకొండలు, పోతబత్తుల కృష్ణ, షేరు వెంకటస్వామి, బాల బొమ్మ అప్పారావు, సిద్దాబత్తుల మణికంఠ, కనకారావు, పలిశెట్టి వంశి, దుర్గ, శివమ్మ, లీలావతి, సమతం బలరాం, బత్తుల రామారావు, జుపూడి శ్రీను, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌తో అన్ని వర్గాలకు మేలు



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రవేశపెట్టిన తొలి పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చేలా ఉందని మైలవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి దొండపాటి విజయకుమార్ తెలియజేశారు. అన్ని రంగాలకు ఊపిరి పోసేలా రూ.3.22 లక్షల కోట్లతో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ ను ప్రవేశపెట్టిన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి అభినందనలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, వెనుకబడిన తరగతులకు, విద్యాశాఖకు హోంశాఖకు గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్ కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆదరణ పథకం కింద బడ్జెట్ కేటాయింపు చేయడం హర్షనీయం అన్నారు. ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడం చాలా శుభ పరిణామం అని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అందరికీ మేలు చేసే ప్రభుత్వమని కొనియాడారు.

# స్వచ్ఛఆంధ్రకి రూ.820 కోట్లు కేటాయించడంపై హర్షం

**స్వచ్ఛ ఉద్యమం పట్ల ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని తెలియచేస్తుంది**

**స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ లో స్వచ్ఛఆంధ్రకి 820 కోట్ల రూపాయల నిధులు కేటాయించడంపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్ హర్షం వ్యక్తం చేసారు. ఈరోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో స్వచ్ఛఆంధ్రకి 820 కోట్ల రూపాయలని కేటాయించడం అనేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛఆంధ్ర" కి ఇస్తున్న ప్రాధాన్యతని తెలియచేస్తుందని కొమ్మా రెడ్డి పట్టాభిరామ్ అన్నారు. విజన్ 2047 కోసం రూపొందించిన పది సూత్రాలలో స్వచ్ఛ ఆంధ్రకి కూడా భాగం కల్పించారంటేనే చంద్రబాబు స్వచ్ఛతకి కి ఎంత పెద్ద పీట వేసారో అర్థం అవుతుందని పట్టాభిరామ్ తెలిపారు. 2015లో ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి ఇంతటి ప్రాధాన్యతనిస్తూ దేశంలో ఉన్న ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించలేదని మొట్ట మొదటి సారిగా చంద్రబాబు మాత్రమే స్వచ్ఛ ఆంధ్రకి భారీ ఎత్తున నిధులు కేటాయించి చరిత్రలో నిలిచారని పట్టాభి రామ్ తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి నెలా మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవంగా ప్రకటించి అందులో రాష్ట్రంలో ఉన్న వివిధ వర్గాల ప్రజలందరినీ ఏకం చేసి రాష్ట్రాన్నిస్వచ్ఛంగా ఉంచేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారని పట్టాభిరామ్ తెలియ చేసారు. అందులో భాగంగానే జనవరి నెలలో మూడవ శనివారం మైదుకూరు,ఫిబ్రవరి నెలలో కందుకూరు పట్టణంలో స్వచ్ఛఆంధ్ర దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని పట్టాభిరామ్ తెలిపారు. గత ప్రభుత్వం వదిలివెళ్లిన 85 లక్షల టన్నుల చెత్తని వచ్చే అక్టోబర్ 2 నాటికి పూర్తిగా తొలగించడంతో పాటు ప్రతి రోజు వస్తున్న చెత్తని ప్రతి పట్టణం,నగరం, మండలానికో వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసి తడి చెత్తని,పొడి చెత్తని వేరు చేసి చెత్త నుంచి సంపద సృష్టిస్తామని పట్టాభి రామ్ తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్న డంపింగ్ యార్డులు అన్నిటిని ఖాళీ చేసి వాటిని పబ్లిక్ పార్కులుగా మార్చి ప్రజలకి అందిస్తామని పట్టాభిరామ్ తెలిపారు. అలాగే రాష్ట్రంలో డంపింగ్ యార్డ్ లేకుండా చేసేందుకు వంద శాతం కృషి చేస్తామని, వాటికి బదులుగా వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్స్ ని ఏర్పాటు చేస్తామని పట్టాభి రామ్ తెలిపారు. మా మీద నమ్మకం ఉంచి మా కార్పొరేషన్‌కి కేటాయించిన నిధుల్ని సక్రమంగా వినియోగించుకుని చెత్త నుంచి సంపద సృష్టిస్తామని పట్టాభి రామ్ తెలిపారు. ఇప్పటివరకు బడ్జెట్ సమావేశాల్లో లిక్కర్ నుంచి, మైనింగ్ నుంచి అలాగే ఇతర వనరుల నుంచి డబ్బులు వచ్చాయన్న మాటలు మాత్రమే విన్నామని త్వరలోనే చెత్త నుంచి కూడా కొన్ని కోట్ల రూపాయలు వచ్చాయన్న మాటల్ని అసెంబ్లీలో వినేలా పని చేస్తామని ఆ దిశగా ప్రణాళికలు వేసుకుంటామని పట్టాభిరామ్ తెలిపారు. చంద్రబాబు సారథ్యంలో స్వచ్ఛఆంధ్ర ఉద్యమాన్ని ఒక ప్రజా ఉద్యమంగా మార్చి రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్ర,స్వచ్ఛ ఆంధ్రగా తీర్చి దిద్దేందుకు ఈ నిధుల్ని సక్రమంగా వినియోగిస్తామని ఈ నిధుల కేటాయింపుకి గాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అలాగే ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్‌కి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభి రామ్ తెలిపారు.



## టైలర్స్ డే వేడుకులలో బండి రామకృష్ణ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం స్థానిక కోనేరు సెంటర్లో టైలర్స్ డే వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని ప్రసంగించారు.జనసేన పార్టీ ఇన్చార్జ్ బండి రామకృష్ణ మాజీ మున్సిపల్ చైర్మన్ సలార్ దాదా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ ముస్తఫా అచ్చెబా,డివిజన్ కార్పొరేటర్ మరకాని సమత కీర్తి, తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు ఇలియాస్ భాష జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డంరాజు టైలర్స్ అసోసియేషన్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుని కలసిన బూరగడ్డ వేదవ్యాస్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరగడ్డ వేదవ్యాస్ శుక్రవారం నాడు కలిశారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో కలసి గురువారం జరిగిన శాసనమండలి ఎన్నికల గురించి వివరించారు. వ్యాస్ పరిశీలకునిగా వెళ్లిన తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల వోటింగ్ సరళి గురించి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల పరిస్థితి గురించి కూడా అడిగి తెలుసుకున్నారు. మరికొన్ని విషయాలపై కూడా చర్చ జరిగింది.

## రాబోయే తరానికి సైన్స్ ఎంతో ఉపయోగకరం



**పెడన, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు శాస్త్ర విజ్ఞానం ఎంతో అవసరమని రాబోయే రోజుల్లో నిజజీవితంలో ప్రతిదీ సైన్స్ తో ముడిపడే ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి వై. వి హరినాథ్ అన్నారు. ఈ మేరకు జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమాల్ని పట్టణంలో విశ్వ భారతి హై స్కూల్‌లో నిర్వహించారు. తొలుత నోబుల్ బహుమతి గ్రహీత సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ను ఫిబ్రవరి 28న ఆమోదించాలని అందువల్ల ప్రతియట ఫిబ్రవరి 28వ తేదీన సైన్స్ దినోత్సవంగా జరుగుతుందని అన్నారు. న్యాయ నిర్ణయతగా వ్యవహరించిన శ్రీ చైతన్య కళాశాల మచిలీపట్నం రసాయన శాస్త్ర అధ్యాపకులు ముక్కు జయరాజు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక శక్తులను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు ప్రదర్శించిన 60 ఎగ్జిబిట్స్ లలో లైట్ హౌస్,అగ్నిపర్వతం, పిన్ హోల్ కెమెరా, కిరిడియాస్కోప్, పవర్ ప్లాంట్, త్రాగునీరు శుద్ధి చేయు విధానం, అయోధ్య రామ మందిరం, ఔషధ మొక్కలు, మొదలగు అంశాలు ఎంతగానో చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ వైద్య విజ్ఞానిక ప్రదర్శనను విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా తిలకించారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అనుముకొండ గౌరీ ప్రసాద్, సైన్స్ అధ్యాపకులు ఎస్ రాంబాబు, వీజే పార్వతి ఉన్నారు.

## జాతీయ సైన్స్ డే వేడుకల్లో ఎంపీపీ లక్ష్మి తిరుపతమ్మ



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ డే సందర్భముగా వివేకానంద స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ నమూనాలను పరిశీలించి, విద్యార్థులను జి.కొండూరు మండల పరిషత్ అధ్యక్షురాలు వేముల కొండ లక్ష్మి తిరుపతమ్మ అభినందించారు. ఈ కార్యక్రమంలో జి. కొండూరు గ్రామ సర్పంచ్ మండల అరుణ, ఎంఈఓ పజ్జురు వెంకట నరసింహ రావు, మల్లెల శ్రీనివాస్, టీచర్లు,స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

# మిర్చి రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించిన తన్నీరు





**పెనుగంచిప్రోలు, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** మండలంలో శివాపురం గ్రామంలో మిర్చి రైతులతో కలిసి మిర్చికి వేరు తెగులు, కుళ్ళు సోకిన పంట పొలాలను, మిర్చి కల్లాలను నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్చి రైతుకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వ రైతులను మోసం చేసిందని అన్నారు. మిర్చి క్వింటాకు రూ.20000 అందితేనే రైతుకి గిట్టుబాటు ధర అవుతుందని అన్నారు. మిర్చి ప్రస్తుతం మార్కెట్ ధర కంటే ఎక్కువ ధర సాధించినట్టు గొప్పగా చెప్పుతున్నా కూటమి ప్రభుత్వమన్నారు. ఎకరకు సగటు 20 క్వింటాలకు, క్వింటాకు రూ.20,000 చెల్లించాలన్నారు. మార్కెట్లో క్వింటా మిర్చి ధర రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకే ఉందన్నారు. అయితే రైతులకు గిట్టుబాటయ్యేలా రూ.11,781 ధర కల్పిస్తున్నామని ప్రభుత్వం పేర్కొనడం శోచనీయమన్నారు.

మిర్చి రైతులను పూర్తిగా ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. అమరావతి, ఢిల్లీలో రెండు గోడల మధ్య కూర్చుని ధర నిర్ణయించటం బాధాకరమన్నారు. ఈ-క్రాప్ ఆధారంగా పంట విస్తీర్ణాన్ని పరిశీలించి క్వింటాకు రూ.20 వేల చొప్పున మద్దతు ధర ప్రక టించాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మిర్చి రైతుల పక్షాన నిలిచి పోరాడుతున్నారని ఆయన గుర్తు చేశారు. రైతులను ఆదుకోకుంటే తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి పెంటయ్య, మక్కపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు కనగాల రమేష్, మాజీ సొసైటీ అధ్యక్షులు పిడికిటి కోటేశ్వరరావు, ఉన్నం శ్రీనివాసరావు, రైతు నాయకులు లగడపాటి సురేష్, నీటి సంఘం అధ్యక్షులు ఏలూరు శ్రీని వాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు లగడపాటి జనార్ధన్ రావు, గ్రామ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలూరి నాగేశ్వరరావు, గ్రామ ఉపసర్పంచ్ తాలూరి నాగేశ్వరరావు, మాజీ ఉప సర్పంచ్ ధారావత్ వెంకటరమణ, లగడపాటి కృష్ణారావు, ఇంజమ్ రవి, ఏలూరు సత్యనారాయణ, కురివెళ్ల రాయప్ప, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లపాటి నాగరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారావత్ మహేష్, దైద కృష్ణ, గ్రామ మాజీ సర్పంచ్ లగడపాటి మోహన్ రావు, కొంకి వేణు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎస్.కె పాషా సాహెబ్, దాములూరి శ్రీనివాసరావు, కన్నమాల శామ్యూల్, పట్టణ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, నల్లబోతుల వెంకటేష్, మల్లెబోయిన సైదులు, గజం నాగేంద్ర, బొజ్జా సాయి తదితరులు పాల్గొన్నారు.





## చెత్త సేకరణ, సంపద తయారీ కేంద్ర నిర్వహణ భేష్

### ప్రత్యేకాధికారి రమేష్

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గురువారం ఉదయం 7 గంటలకే గుడ్లవల్లేరు చేరుకున్న మండల ప్రత్యేక అధికారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి జి. రమేష్, ఎంపిడిఓ టి.విజయసారథిల పంచాయతీ పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. గ్రామంలో ఇళ్ళవద్దకు వెళ్ళి కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు పర్యవేక్షణలో పారిశుద్ధ్య సిబ్బంది ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్తలను వేరుపరుస్తూ, సేకరిస్తున్న తీరుతెన్నులను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్దకు చేరుకున్న ప్రత్యేకాధికారి రమేష్, ఎంపిడిఓ సారథిలు సంపద తయారీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్టు తయారీ బెడ్లను, తడిచెత్త, పొడిచెత్తలను వేరువేరుగా పిట్స్ లో నిపుతున్న విధానాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. గుడ్లవల్లేరులో చెత్త సేకరణ, సంపద తయారీ కేంద్ర నిర్వహణ భేషుగ్గా వున్నాయని, ప్రతిరోజూ ఉదయం 4 గంటలకే కార్యాలయానికి చేరుకుని పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి నరసింహారావు పనితీరును, చెత్త సేకరణను బాధ్యతతో చేస్తున్న పారిశుద్ధ్య సిబ్బందిని ప్రత్యేకాధికారి రమేష్, ఎంపిడిఓ సారథిలు ప్రశంసించారు. పంచాయతీ, శానిటరీ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలుర హాస్టల్ తనిఖీచేసిన ప్రత్యేకాధికారి రమేష్





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండల ప్రత్యేక అధికారి, జిల్లా బిసి సంక్షేమ అధికారి జి. రమేష్ బమ గుడ్లవల్లేరులోని బిసి బాలుర హాస్టల్ ను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసారు. హాస్టల్‌ను క్షుణ్ణంగా పరిశీలించి రూములు పరిశుభ్రంగా ఉంచాలని, స్టోర్ రూమ్ నిర్వహణ సక్రమంగా చేయాలని హాస్టల్ వార్డెన్‌ను ఆదేశించారు. అలాగే సిబ్బందిని తమ విధులకు ఆలస్యంగా హాజరైతే కఠిన చర్యలు చేపడాతానని విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా స్టోర్ రూమ్ లోని ఆహార వస్తువులు, ప్యాకెట్ల కాలపరిమితులను, హాజరు పట్టీలు, రికార్డులను పరిశీలించిన ప్రత్యేక అధికారి రమేష్ సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా జిల్లా బిసి సంక్షేమ అధికారి జి. రమేష్ మాట్లాడుతూ గుడ్లవల్లేరు బిసి హాస్టల్ మరమ్మతులు, వసతుల ఏర్పాటుకు 14 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభిస్తారన్నారు. అలాగే రక్షిత మంచినీటిని అందించేందుకు త్వరలో జిల్లాలోని ప్రతి బిసి హాస్టల్ కు ఆర్వో మంచినీటి వసతిని కల్పిస్తున్నామని, విద్యార్థుల చదువులకు సౌకర్యంగా వుండేందుకు విద్యుత్ ఇన్వర్టర్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ వార్డెన్ చిరంజీవి, సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.



## బడ్జెట్ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా ఉంది

### ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** ఏపీ బడ్జెట్ పై ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుక్రవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రజల అకాంక్షలను బడ్జెట్‌లో పొందుపరిచారు అన్నారు. ప్రభుత్వ స్కూళ్లకు ఉచిత విద్యుత్ అందించాలనేది ఎంతో గొప్ప విప్లవాత్మక నిర్ణయం, అభివృద్ధి, సంక్షేమంతోపాటు హామీల అమలుకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రైతే ముందు అనే నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో చూపించారు. గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తే.. వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి ఊదుతూ బడ్జెట్‌లో కేటాయింపులు చేశారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారు. మొత్తం బడ్జెట్?లో దాదాపు 6 శాతం ఆరోగ్యం, వైద్యవిద్యకు కేటాయించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో పెద్ద పీట వేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేశారు.



## కన్నులు పండుగగా నాగేశ్వరస్వామి వారి రథోత్సవం

### ఈవో సింగనపల్లి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు



**కృత్తివెన్ను ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** మండలంలోని గుడిదిబ్బ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుగుతున్న శివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం రాత్రి స్వామివారి ఆలయం వద్ద ఉన్న కోనేటిలో శ్రీ దుర్గా సమేత నాగేశ్వర స్వామి వారిని హంస వాహనంపై ఊరేగించి భక్తులను పరవశింపజేశారు. శుక్రవారం సాయంత్రం స్వామివారు వేంచేసి ఉన్న రధాన్ని పురవీధులలో ఊరేగిస్తూ భక్తులు శివ నామ స్మరణం చేశారు. భక్తులు రథాన్ని లాగుతూ తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. స్వామివారికి పళ్ళు పలహారాలు అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అశేషంగా వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేశారు. అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో పసందైన పిండివంటలతో భక్తులకు అన్న ప్రసాదాలను అందించారు. దాతల సహాయంతో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. స్వయంభు లింగమైన స్వామి వారిని దర్శించుకునేందుకు కృష్ణాజిల్లా నుంచే కాకుండా పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి తదితర జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించటం విశేషం.



18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999